ప్రాణాలు బలిగొంటున్న రహదారి!

ప్రమాదకరంగా చౌటుప్పల్‌-వలిగొండ రోడ్డు

- హైవే నుంచి తాళ్లసింగారం వరకు మరీ అధ్వానం
- తరచూ జరుగుతున్న ప్రమాదాలు.. నెల వ్యవధిలో ఇద్దరు మృతి



కంకరతేలి అధ్వానంగా మారిన చౌటుప్పల్‌ - వలిగొండ రహదారి



ఎస్‌.లింగోటం శివారులో పిలాయిపల్లి కాలువ రోడ్డుకంటే ఎత్తులో నిర్మించిన బ్రిడ్జి

చౌటుప్పల్‌ : చౌటుప్పల్‌-వలిగొండ రహదారి ప్రమాదకరంగా మారింది. ప్రధానంగా జాతీయ రహదారి నుంచి చౌటుప్పల్‌ మున్సిపాలిటీ ప రిధిలోని తాళ్లసింగారం క్రాస్‌ రోడ్డు వరకు, ఎస్‌.లింగోటం శివారులోని పిలాయిపల్లి కాల్వ సమీపంలో అడుగుతీసి అడుగువేయలేని విధంగా తయారైంది. రాత్రివేళ ఈ మార్గంలో ప్రాణాలు అరచేతిలో పె ట్టుకొని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది.

కిలో మీటరున్నర పరిధిలో దారుణం

జాతీయ రహదారి నుంచి వలిగొండ వెళ్లే మార్గంలో మొదటి కిలో మీటరున్నర దూరం ప్రమాదకరంగా రోడ్డు మారింది. ఈ మధ్యలోనే మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం వెళ్లే క్రాస్‌ రోడ్డు వరకే ఇరవై వరకు లోతైన గుంతలు ఏర్పడ్డాయి. వీటి వల్ల రాకపోకలు సాగించాలంటే చిన్నచిన్న వాహనదారులకు ప్రాణసంకటంగా మారింది. అడుగు లోతున్న గుంతలు దగ్గరకు వచ్చేవరకు కనిపించడం లేదు. గుంతలను తప్పించే క్రమంలో వాహనదారులు ప్రమాదాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే జరిగిన ప్రమాదాల్లో పలువురు క్షతగాత్రులయ్యా రు.

రోడ్డుకంటే ఎత్తులో పిలాయిపల్లి కాల్వ బ్రిడ్జి

ఎస్‌.లింగోటం శివారులో చౌటుప్పల్‌-వలిగొండ ప్రధాన రహదారిపై పిలాయిపల్లి కాల్వ కోసం బ్రిడ్జి నిర్మించారు. రోడ్డుతో పోలిస్తే బ్రిడ్జి సుమారు మీటరు ఎత్తు ఉంది. వేగంగా వచ్చిన వాహనదారులు ఈ ప్రాంతంలో అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆదివారం రాత్రి బైక్‌పై వెళ్తున్న చౌటుప్పల్‌ పట్టణానికి చెందిన పంతంగి శివశంకర్‌ అనే యువకుడు బ్రిడ్జి వద్ద అదుపు తప్పి కిందపడిపోయాడు.ఈ ఘటనలో శివశంకర్‌కు తీవ్ర గాయాలు కావడంతో మృతి చెందాడు. ఆర్‌అండ్‌బీ, నీటిపారుదల శాఖలు సమన్వయం లేకుండా బ్రిడ్జి నిర్మించడం ప్రయాణికులకు శాపంగా మారింది.

చౌటుప్పల్‌లోని బాలాజీ రామకృష్ణ దేవాలయం సమీపంలో రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఇక్కడ ఏర్పడిన గుంతవద్ద గత నెల 21న జరిగిన ప్రమాదంలో జైకేసారం గ్రామానికి చెందిన ప్రశాంత్‌ అనే యువకుడు మృతిచెందాడు. ప్రశాంత్‌ స్వగ్రామం నుంచి ప్రయాణికులతో కలిసి ఆటోలో చౌటుప్పల్‌ వెళ్తున్నాడు. బాలాజీ రామకృష్ణ దేవాలయం సమీపంలో ఎదుగా వచ్చిన ఇసుక లారీ గుంతను తప్పించేందుకు కుడి వైపునకు తిప్పాడు. ప్రమాదవశాత్తుగా అటుగా వెళ్తున్న ఆటోను ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఆటోలో ముందు కూర్చున్న ప్రశాంత్‌కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

చాలా ఇబ్బందిగా ఉంది



చౌటుప్పల్‌ నుంచి వలిగొండ వైపు కిలోమీటరున్నర దూరం రోడ్డు అధ్వానంగా ఉంది. ఈ మార్గంలో రాత్రి వేళ ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన రాకపోకలు సాగిస్తున్నాం. అదే విధంగా ఎస్‌.లింగోటం శివారులోని పిలాయిపల్లి కాల్వ వద్ద ఉన్న బ్రిడ్జి వద్ద రోడ్డు అత్యంత ప్రమాదకరంగా మారింది. రోడ్డుతో పోలిస్తే బ్రిడ్జి ఎత్తులో ఉండడంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయి.

– సంజీవరెడ్డి, వాహనదారుడు, నేలపట్ల

రోడ్డుపై గుంతలు పూడుస్తాం



చౌటుప్పల్‌ – వలిగొండ రహ దారిపై గుంతలను తక్షణమే పూడ్చిస్తాం. ప్రమాదాలు జరిగిన విషయం తమ దృష్టికి వచ్చింది. ఎస్‌.లింగోటం శివారులో పిలాయిపల్లి కాల్వ వద్ద బ్రిడ్జిని రోడ్డు కంటే ఎత్తులో నిర్మించారు. నిర్మాణ సమయంలో ఐబీ అధికారులను తాము వారించినప్పటికీ పట్టించుకోలేదు. బ్రిడ్జిని రోడ్డుకు సమాంతరంగా చేయించాలని ఐబీ అధికారులకు ఇప్పటికే సూచించాం.

– లింగయ్య, ఆర్‌అండ్‌బీ ఏఈ

కాంగ్రెస్‌ వస్తే మళ్లీ చీకటి రోజులు తప్పవు

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : కాంగ్రెస్‌ అధికారంలోకి వస్తే మళ్లీ చీకటి రోజులు తప్పవని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కాంగ్రెస్‌ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం రామన్నపేట రైతు వేదికలో నిర్వహించిన రైతు యుద్ధవేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌ హయాంలో కరెంటు ఎప్పుడు వస్తదో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. రైతులు రాత్రిళ్లు పొలాలు పారించేందుకు కళ్లలో వత్తులు పెట్టుకుని నిరీక్షించాల్సి వచ్చేదన్నారు. కేసీఆర్‌ ఇచ్చే 24గంటల కరెంటు కావాలో, కాంగ్రెస్‌ కాలం నాటి చీకటి రోజులు కావాలో రైతులే నిర్ణయించుకోవాలన్నారు. కాంగ్రెస్‌ పార్టీ చేస్తున్న కుట్రల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, కార్యదర్శి పోచబోయిన మల్లేశం, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్‌ బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ నీల దయాకర్‌, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్‌ గుత్తా నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్‌ వైస్‌ చైర్మన్లు కమ్మంపాటి శ్రీనివాస్‌గౌడ్‌, బందెల రాములు, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, దోమల సతీష్‌, ఎండీ ఆమేర్‌, సర్పంచ్‌లు అప్పం లక్ష్మీనర్సు. ఉప్పు ప్రకాష్‌, స్వామి, బొక్క పురుషోత్తంరెడ్డి, పోలబోయిన నర్సింహ, పోతరాజు సాయి, బద్దుల రమేష్‌, వెంకటేశం, బడుగు రఘు, పున్న వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్‌ కల్పించాలి

భువనగిరిటౌన్‌ : మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్‌ కల్పించాలని డీసీసీ ప్రధానకార్యదర్శి ఎండీ మజహార్‌ డిమాండ్‌ చేశారు. సోమవారం కాంగ్రెస్‌ పార్టీ పట్టణ శాఖ మైనార్టీ సెల్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్‌ పేరుకే గొప్పలు చెప్పుకోవడం తప్పా మైనారిటీలకు చేసింది ఏమి లేదని విమర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మైనార్టీల అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్‌ రషీద్‌ హుస్సేన్‌ యువజన కాంగ్రెస్‌ అసెంబ్లీ అధ్యక్షులు ఎండీ అవేజ్‌ చిష్టి ,మాజీ కోఆప్షన్‌ మెంబర్‌ ఎండీ ఆబిద్‌ అలీ, ఎండీ సలావుద్దీన్‌, ఎండీ ఎజాజ్‌ తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్‌ : పాఠశాలల్లో పనిచేసే స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య డిమాండ్‌ చేశారు. భువనగిరి పట్టణంలోని జెడ్పీ కార్యాలయం ఎదుట స్వీపర్ల చేపట్టిన నిరాహార దీక్షకు సోమవారం ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె చంద్రయ్య, నరసింహ, జంగయ్య, వెంకటేష్‌, రమేష్‌ పాల్గొన్నారు.

వాటర్‌క్యాన్ల పంపిణీ

మోటకొండూర్‌: మండలంలోని చాడ గ్రామ ప్రజలకు సోమవారం బీర్ల ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో వాటర్‌ క్యాన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెట్ట అంజయ్య, శశిధర్‌ రెడ్డి, ఆకుల శ్రీనివాస్‌, మహేందర్‌ రెడ్డి, మైసయ్య, భిక్షపతి, శ్రీధర్‌, రమేష్‌, వెంకటేష్‌, మురళి, తిరుపతి పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న గట్టు నిఖిల్‌

తుర్కపల్లి: మండలంలోని మాధాపూర్‌ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు బీఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకుడు గట్టు తేజస్వీనిఖిల్‌ సోమవారం రూ. లక్ష విరాళాన్ని ఎస్‌ఐ రాఘవేందర్‌గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ హరినాయక్‌, ఉపసర్పంచ్‌ సీతనారాయణ, రాజనర్సయ్య, పులిబాలరాజు, సోషల్‌ మీడియా కన్వీనర్‌ జూకంటి శ్రీకాంత్‌, లక్ష్మీకాంత్‌, భాస్కర్‌ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, నాయకులు

భువనగిరి : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్‌, జిల్లా కార్యవర్గ సభ్యులు శోభన్‌ బాబు, మధ్యాహ్న భోజన వర్కర్స్‌ యూనియన్‌ జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు లు జిన్న కృష్ణ, ముతాంజ్‌భేగం, నాయకులు బుచ్చమ్మ, మణెమ్మ, సంధ్య, లక్ష్మీ, పద్మ, దివ్య,నిర్మల, అరుణ, వసంత తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించనున్న ప్రజా ఉద్యమ నాయకుడు, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన ప్రకాశం శర్మ వర్ధంతి సభను విజయవంతం చేయాలని సీపీఎం సీనియర్‌ నాయకుడు, రిటైర్డ్‌ ప్రిన్సిపాల్‌ మోత్కూరు నరహరి శర్మ కోరారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, ప్రభాకర్‌, పైళ్ల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ ఓబీసీ సెల్‌ జిల్లా కో ఆర్డినేటర్‌గా వెంకటేశ్‌

చౌటుప్పల్‌ : కాంగ్రెస్‌ ఓబీసీ సెల్‌ జిల్లా కోఆర్డినేటర్‌గా మండల పరిధిలోని ఎస్‌.లింగోటం గ్రామానికి చెందిన కుర్నాల వెంకటేష్‌ ఎన్ని కయ్యారు. సోమవారం కాంగ్రెస్‌ ఓబీసీ సెల్‌ జిల్లా అధ్యక్షుడు గోద రాహుల్‌ నియామకపత్రాన్ని అందజేశారు.

గౌడ ఐక్య సాధన సమితి యూత్‌ అధ్యక్షుడిగా సురేష్‌

ఆలేరురూరల్‌ : ఆలేరు నియోజకవర్గ గౌడ ఐక్య సాధన సమితి యూత్‌ అధ్యక్షుడిగా ఊట్కూరి సురేష్‌ ను నియమిస్తూ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం చైర్మన్‌ పల్లె రవిగౌడ్‌ సోమవారం నియామక పత్రం అందజేశారు. సరేష్‌ను పలువురు గౌడ కులస్థులు, యూత్‌ నాయకులు శాలువాతో సన్మానించారు.

పద్మశాలీలు రాజకీయాల్లో ఎదగాలి

రాజాపేట : పద్మశాలీలు రాజకీయాల్లో ఎదగా లని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు చిరందాసు ధనుంజయ అన్నారు. సోమవారం మండలంలోని రఘునాథపురం గ్రామంలో పద్మశాలీ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చిరందాసు ధనుంజయను రఘునాథ మార్కండేయ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచకొండ స్వామి, వెంకటేశం, పాండు, పద్మశాలీ కులస్తులు పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శులుగా సత్యం, యాదగిరి

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ పద్మశాలీ సంఘం జిల్లా కార్యదర్శులుగా పట్టణ కేంద్రానికి చెందిన దోర్నాల సత్యం, ముసునూరి యాదగిరిని నియమిస్తూ సోమవారం పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు చిరందాస్‌ ధనుంజయ్య, వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ తడక రమేశ్‌లు నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు అంకం మురళి, గడ్డం వెంకటేశం, ఏలే భిక్షపతి పాల్గొన్నారు.

వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలి

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ వేములకొండ మండల సాధన సమితి సభ్యులు సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎలగందుల అంజయ్య ,గుజ్జ రమేష్‌ , సామ రామి రెడ్డి, బోడ బాలయ్య, కీసర్ల సతి రెడ్డి, కేశిరెడ్డి జనార్దన్‌ రెడ్డి, బోడ సుదర్శన్‌,ఎలగందుల రవీందర్‌, రాములు పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్‌ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత

ఆత్మకూరు(ఎం): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్‌ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మొదుగుకుంట, కొరటికల్‌, పోతిరెడ్డిపల్లిలో గ్రామ పంచాయతీ బిల్డింగ్‌ నిర్మాణ పనులకు, కొరటికల్‌, పోతిరెడ్డిపల్లెలో అషిర్‌ఖానపీర్ల కొట్టాలను, పోతిరెడ్డిపల్లెలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను చౌటుప్పల్‌ ఏసీపీ మొగిలయ్యతో కలిసి ప్రారంభించారు. పల్లెపహడ్‌లో జరిగిన రైతు అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ ప్రజా సేవ చేయడానికి రెండు సార్లు అవకాశం ఇచ్చినట్లుగానే మూడో సారి తనను ఆశీర్వదించి మరోసారి అవకాశం ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. కొరిటికల్‌ వెళ్లే మార్గంలో పత్తి చేనులో కలుపుతీత పనులు చేస్తున్న కూలీలను కలిసి కాసేపు వారితో మాట్లాడారు. గ్రామంలోని మారెమ్మ ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కూలీలు కోరగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్‌ కోరె భిక్షపతి, మార్కెట్‌ డైరెక్టర్‌ గడ్డం దశరథ గౌడ్‌, సర్పంచ్‌లు మామిడి లలిత, కోల సత్తయ్య, గనగాని మాధవి మల్లేశం గౌడ్‌, ఎంపీటీసీ యాస కవిత, పీఏసీఎస్‌ డైరెక్టర్‌ పంజాల వెంకటేష్‌, ఎస్‌ఐ దొమ్మేటి నాగరాజు, ఎంపీడీఓ బి. యాదగిరి, ఆర్‌ఐ చిప్పలపెల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

డబుల్‌ ఇంజన్‌ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

బొమ్మలరామారం : డబుల్‌ ఇంజన్‌ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్‌ గౌడ్‌, పడాల శ్రీనివాస్‌, వట్టిపల్లి శ్రీనివాస్‌ గౌడ్‌లు అన్నారు. మండలంలోని మర్యాల, చీకటిమామిడి, చౌదర్‌పల్లి, పిల్లిగుండ్ల తండా, నాయకుని తండా, కాండ్లకుంట తండాల్లో సోమవారం నిర్వహించిన బూత్‌ స్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ జనరంజక పాలనతోనే అన్నివర్గాల ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారన్నారు. కేంద్రం నిధులతో అనేక సంక్షేమ పథకాలను చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటూ కాలం వెల్లదీస్తుందన్నారు. ప్రతి గడపకు కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఆలేరు నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌ నాయకులు రంగా రామాగౌడ్‌, మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్‌ గౌడ్‌, తిరుమల కృష్ణగౌడ్‌, ముత్యాల హన్మంత రెడ్డి, చీర గణేష్‌, తూంకుంట గణేష్‌, కాటం ఐలేష్‌, చీర విక్రాంత్‌ రెడ్డి, పాముల పర్తి నరేష్‌ చారి, ముద్దం రాజ నారయణ రెడ్డి, శశిధర్‌ రెడ్డి,గూలారి నర్సింహ, శేఖర్‌, శ్రీనివాస్‌, సాయి కిరణ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవం



న్యాయవాదులను సన్మానిస్తున్న రోటరీ క్లబ్‌ సభ్యులు

భువనగిరి : పట్టణంలో రోటరీ క్లబ్‌ ఆఫ్‌ భువనగిరి ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్‌ న్యాయవాదులు పైళ్ల లింగారెడ్డి, సింగనబోయిన నరసింహ యాదవ్‌, గోద వెంకటేశ్వర్లు గౌడ్‌, పడమటి జగన్మోహన్‌రెడ్డిలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్‌ గవర్నర్‌ చెన్న లక్ష్మణ్‌, కార్యదర్శి పలుగుల ఆగేశ్వర్‌రావు, మాజీ అసిస్టెంట్‌ గవర్నర్‌ శెట్టి బాలయ్య యాదవ్‌, గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి, మాజీ కార్యదర్శి నర్సింగ్‌రావు, డైరెక్టర్లు సత్యనారాయణరెడ్డి, వేణుగోపాల్‌, దేవేందర్‌చారి, హరికృష్ణ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్‌ : పట్టణ కేంద్రానికి చెందిన కర్నాటి మోహన్‌కు రాజీవ్‌స్మారక ట్రస్ట్‌ ఆధ్వర్యంలో సోమవారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఖయ్యూం, రాజయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామానికి సూరారం లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతోంది. మాజీ సర్పంచ్‌ కడమంచి వస్తాద్‌ సోమవారం లక్ష్మిని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మారుపాకల మురళి మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యాదగిరి, బుంగ సైదులు, అంతటి నరేందర్‌ పాల్గొన్నారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

భువనగిరి : పట్టణంలోని పచ్చలకట్ట సోమేశ్వరాలయం, శ్రీ భవానీ రామలింగేశ్వరాలయం, దక్షణేశ్వరాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో మున్సిపల్‌ చైర్మన్‌ ఆంజనేయులు, పట్టణ సీఐ సుదీర్‌ కృష్ణ పూజలు చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్‌, శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి

ఆత్మకూరు(ఎం): ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని ప్రభుత్వ విప్‌ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇండియన్‌ రెడ్‌ క్రాస్‌ సొసైటీ ఆత్మకూరు(ఎం) మండల శాఖ ఆధ్వర్యంలో నేతాజీ, శివాజీ యువజన సంఘాల సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఇండియన్‌ రెడ్‌క్రాస్‌ సొసైటీ జిల్లా చైర్మన్‌ డాక్టర్‌ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, చౌటుప్పల్‌ ఏసీపీ మొగిలయ్య, సర్పంచ్‌ జన్నాయికోడె నగేష్‌, ఎంపీటీసీ యాస కవిత, ఎస్‌ఐ దొమ్మేటి నాగరాజు, పి. పూర్ణచందర్‌రాజు, శ్రీనువాస్‌, డైరెక్టర్లు భిక్షమయ్య, పెసరు శంకర్‌రెడ్డి, భిక్షపతి, క్యాంప్‌ చైర్మన్‌ ఎండి అజీం, శ్యంతన్‌రాజు, ఎలిమినేటి మురళి, కోరె మల్లేశం, మజ్జిగ నరేష్‌ తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పంచాయతీ కార్మికుల సమ్మెను విరమింపజేయాలి



అడ్డగూడూరు : భిక్షాటన చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

రామన్నపేట : పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెను ప్రభుత్వం విరమింప జేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మెకు సోమవారం రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్‌, గొరిగె సోములు, బొడ్డుపల్లి వెంకటేశం, జెల్లెల పెంటయ్య, కందుల హన్మంత్‌, బోయిని ఆనంద్‌, గాదె నరేందర్‌, కల్లూరి నాగేష్‌, వేముల సైదులు , బందెల భిక్షం, మండల కార్యదర్శి నకిరేకంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల భిక్షాటన

తుర్కపల్లి: పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో పల్లెపాటి లక్ష్మీనర్సింహ, స్వామి, శ్రీశైలం , తూటి క్రిష్ణ, ప్రశాంతి, భువనేశ్వరి, ప్రభాకర్‌, పోచమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, వరమ్మ, ఆంజనేయులు, కిష్టయ్య, ఆశీర్వాద్‌, మహేశ్‌ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు భిక్షాటన చేసి తమ నిరసన తెలిపారు.కార్యక్రమంలో మల్లయ్య, శివ, సోమన్న, అవిలయ్య, బీరప్ప, సజ్జు, నర్సింహ పాల్గొన్నారు.

మోటకొండూర్‌: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో కొల్లూరి ఆంజనేయులు, పరమేశ్వర్‌, గణేష్‌, వీరస్వామి, రామ్‌ చందర్‌, కిష్టయ్య, అంజయ్య, మల్లేష్‌, ఎల్లయ్య, రవి, పరశురాములు, ఇస్తారి, యాదయ్య, నరసింహ, అరుణ పాల్గొన్నారు.

వలిగొండ : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు వడ్డెబోయిన వెంకటేశం అన్నారు. పంచాయతీ కార్మికుల యూనియన్‌ నాయకులు సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గణపతి రెడ్డి, ఈశ్వర్‌, యాదమ్మ, ఎల్లమయ్య, ఐలయ్య స్వామి, మధు, స్వామి,రాజు, కౌసల్య, నిర్మల, లక్ష్మమ్మ, సురేందర్‌, నరసింహ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్‌: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ గౌడ్‌ డిమాండ్‌ చేశారు. పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు సోమవారం తన మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి జిల్లా జానకి రాములు, మున్సిపల్‌ కోఆప్షన్‌ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, బంగారి, పంచాయతీ కార్మికులు రామనర్సయ్య, బాలరాజు, నర్సింహులు, ఎల్లంల సత్తయ్య, శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌ చేస్తూ చేపట్టిన సమ్మె భాగంగా సోమవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో భిక్షాటన చేసి తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బి.గోపాల్‌, పరశురాములు, ఎల్లయ్య, శ్రీను, మల్లయ్య, సురేష్‌, రాములు, నర్సింహ, ఇందిరమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్‌: పంచాయతీ కార్మికులు చేట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల రాష్ట్ర వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ గణపతిరెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్‌ గాడి శ్రీనివాస్‌, ఈశ్వర్‌, యాదమ్మ, బాలయ్య, రమేష్‌, వెంకటేష్‌ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : గ్రామ పంచాయతీల్లో మల్టీపర్పస్‌ విధానాన్ని రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. మండల కేంద్రంలో చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మెకు సోమవారం ఆయన తన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎల్లయ్య, సిద్దెంకి యాదగిరి, గంగోజి లక్ష్మీకాంతం,బాలయ్య, అండమ్మ, బాలమణి, మైసయ్య, మమత పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ పంచాయతీ కార్మికులు సోమవారం ప్రభుత్వ విప్‌ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నోముల స్వామి, పెండెం సత్యపాల్‌, కూరెల్ల కిష్టయ్య, బోడ రామనర్సయ్య, సుధాకర్‌, తాల్లపెల్లి నర్సయ్య, నర్సింహ పాల్గొన్నారు.

కాలుష్య కంపెనీని తరలించాలని దీక్ష



రాఘవాపురంలో దీక్ష చేస్తున్న గ్రామస్తులు

బీబీనగర్‌ : మండలంలోని రాఘవాపురం పరిధిలో తిరుమల బ్రీడింగ్‌ పరిశ్రమను ఎత్తివేయాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం కంపెనీ వద్ద దీక్ష చేపట్టారు. పరిశ్రమ నివాసాలకు దగ్గరగా ఉండడంతో అందులోనుంచి చ్చే కాలుష్యం, దుర్వాసనతో అనారోగ్యం బారిన పడుతున్నామని, శ్వాసకోశ వ్యాధులు సంభవిస్తున్నాయన్నారు. పరిశ్రమను దూరంగా తరలించేలా ప్రజాప్రతినిధులు కూడా చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జక్కి నగేష్‌, అశోక్‌, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రయ్య, రంగయ్య, బస్వరాజ్‌, సంతోష్‌, రాఘవేందర్‌, కుమార్‌, శ్రీకాంత్‌ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానంలో రాళ్లు, మొక్కల తొలగింపు



క్రీడా మైదానాన్ని చదును చేస్తున్న దోజర్‌

సాక్షి ఎఫెక్ట్‌..

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలోని తెలంగాణ క్రీడా మైదానంలో పేరుకుపోయిన రాళ్ల పిచ్చిమొక్కలపై సోమవారం సాక్షి దినపత్రిలో ‘పేరుకే క్రీడా ప్రాంగణం’ శీర్షికతో ప్రచురితమైన కథనానికి సర్పంచ్‌ అప్పం లక్ష్మీనర్సు స్పందించారు. డోజర్‌తో క్రీడా మైదానాన్ని చదును చేయించారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులు అందజేత

భువనగిరి : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 26 మందికి సీఎం రిలీఫ్‌ ఫండ్‌ నుంచి మంజూరైన చెక్కులను సోమవారం సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్‌ కార్యాలయంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, బీఆర్‌ఎస్‌ మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్‌ కంచి మల్ల య్య, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్‌, బీఆర్‌ఎస్‌ నాయకులు పుట్ట వీరేశం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు సన్మానం

ఆలేరురూరల్‌ : ఆలేరు వ్యవసాయశాఖ మార్కెట్‌ డైరెక్టర్‌గా నియమితులైన పాశికంటి శ్రీనివాస్‌ను సోమవారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా శన్మానించారు. ఈ కార్యక్రమంలో ధనంజయ్‌, నర్సింహులు, రాములు, మురళి, సంపత్‌, గుజ్జ అశోక్‌, వెంకటేష్‌, రాములు, రామరుషి, సిద్దులు బాలరాజు పాల్గొన్నారు.

ఇన్నర్‌ వీల్‌ క్లబ్‌ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

భువనగిరి : ఇన్నర్‌ వీల్‌ క్లబ్‌ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని సోమవారం ఆర్‌కె ఆస్పత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్టలేషన్‌ ఆఫీసర్‌, సీడబ్ల్యూసీ చైర్మన్‌ బండారు జయశ్రీ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్‌ అధ్యక్షుడిగా అరుణ, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్‌ చావా అశ్లేష, కోశాధికారిగా వెంకమ్మలు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన వర్గాన్ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌ వీల్‌ ఫాస్ట్‌ ప్రెసిడెంట్‌ డాక్టర్‌ జయశ్రీ , రోటరీ అసిస్టెంట్‌ గవర్నర్‌ నిమ్మయ్య, ఇన్నర్‌ వీల్‌ క్లబ్‌ సభ్యులు, భువనగిరి రోటరీ క్లబ్‌, రోటరీ క్లబ్‌ ఆఫ్‌ భువనగిరి సెంట్రల్‌, రోటరీ క్లబ్‌ ఆఫ్‌ భువనగిరి ఫోర్ట్‌ సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

పెండెం జగదీశ్వర్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న ప్రజా భారతి సభ్యులు

మోత్కూరు : దివంగత బాలసాహితీవేత్త, కవి పెండెం జగదీశ్వర్‌ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ప్రజా భారతి సభ్యుల ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా భారతి అధ్యక్ష, కార్యదర్శులు దేవినేని అరవిందరాయుడు, వెంకన్న, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యుడు ఇండ్ల రాంప్రసాద్‌ పాల్గొన్నారు.

• ఒక అరక రెండు గుంటుకలు



ఆత్మకూరు(ఎం) మండలంలోని నల్లబండ కింద ఒక అరకకు రెండు గుంటుకలు కట్టి పత్తి చేనులో గుంటుక తోలుతున్న రైతులు



రామన్నపేట : సిరిపురం శివారులో ఒక అరకకు రెండు గుంటుకలను అమర్చి తోలుతున్న రైతులు